# సూర్య

మేటి దినపత్రిక

www.suryaa.com



## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

బుధవారం | 12 | జూన్ | 2024 | పేజీలు : 10


## మార్కెట్ 'కల' నేరవేరెనా..?

నామినేటెడ్

పదవులపై

భారీ ఆశలతో

ఆశావాహులు

ముగిసిన కోడ్...

పైరవీల్లో హస్తం నేతలు

2 లో








# మోగనున్న బడి గంట

- నేటి నుంచి తెరుచుకోనున్న విద్యా సంస్థలు
- పిల్లలను సిద్ధం చేస్తున్న తల్లిదండ్రులు
- నేటి నుండి కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం



హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 11, మేజర్ న్యూస్....

వేసవి సెలవులు పూర్త య్యాయి. మళ్లీ బడి గంటలు మోగే వేళయ్యింది. బుడి బుడి అడుగులు వేసుకుంటూ చిన్నారులు స్కూళ్ల కు పోయే తరుణం అసన్నమైంది. బుధ వారం బడులు తెరుచుకోనున్నాయి. వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పున: ప్రారంభం కానున్నాయి. కొత్త పుస్తకాలు, కొత్త తరగతి గదిలోకి పిల్లలు అడుగి డను న్నారు. విద్యార్థుల ఉరుకులు.... పరుగులు.. కేరింతలు... టీచర్ల అటెన్షన్ ....సైలెంట్ ప్లీజ్ అనే శబ్దాలు వినిపించనున్నాయి. ఇక విద్యార్థులకు మిగతా 2లో..




## సమన్వయంతో పనిచేసి సమస్యలు పరిష్కరించాలి

- అధికారులు ప్రజాప్రతినిధులు కలిసి పని చేయాలి...ప్రభుత్వ పాఠశాలలకు నూతన హంగులు
- విత్తనాలు ఎరువులు అధిక ధరకు విక్రయించిన వారిపై చట్టపరమైన చర్యలు, పి.డి యాక్ట్ నమోదు
- రైతులు సన్న ధాన్యం పండించేలా వ్యవసాయ శాఖ అధికారులు సూచించాలి
- సిఎస్ఆర్, డిఎంఎఫ్టి నిధులు ఈ జిల్లా అభివృద్ధికి ఖర్చు చేసేందుకు తీర్మానం
- జిల్లా సాధారణ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

2 లో







## మార్కెట్ 'కల' నేరవేరెనా..?



డోర్నకల్ జూన్ 11: మేజర్ న్యూస్ సూర్య : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఆరు మాసాలు పూర్తైంది.ఎన్నికల కోడ్ కుడా ముగియడంతో ఆశావాహులు అధినేతల చుట్టూ ప్రదక్షిణలు, పైరవీల హడావిడి మొదలైంది. దశాబ్ద కాలంగా అధికారానికి దూరంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో విజయం సాధించడానికి జెండాలు మోసిన కార్యకర్తలు,ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ లో చేరే ఖద్దరు 'గోపిలు' అందరి చూపు ఇప్పుడు నామినేటెడ్ పదవులపై పడింది. స్థానిక సంస్థల ఎన్నికలకు మూడు నుంచి ఆరు నెలల సమయం ఉండటంతో నామినేటెడ్ పై ఆశలు పెట్టుకున్న నేతలు అధినేత వద్దకు క్యూ కడుతున్నారు.

### మార్కెట్‌కు భారీ డిమాండ్

రేసులో మండలపార్టీ అధ్యక్షులు పార్లమెంట్,అసెంబ్లీ నియోజకవర్గాలకు కేంద్ర బిందువైన మహబూబా బాద్ జిల్లా మార్కెట్ చైర్మన్ పదవి పై భారీగా ఆశావాహులు ఉన్నట్లు సమాచారం. చైర్మన్ పదవి రోస్టర్ విధానంలో ఈసారి గిరిజనులకు రిజర్వు అయ్యే అవకాశం ఉంది. మార్కెట్ పరిధిలో మహబూబాబాద్ నియోజకవర్గం లో మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గంలోని కురవి.డోర్నకల్ మండలలు ఉన్నాయి.ప్రతిసారి వస్తున్నా ఆనవాయితీ ప్రకారం చైర్మన్ పదవి డోర్నకల్ నియోజకవర్గనికి, వైస్ చైర్మన్ మహబూబాబాద్ కేటాయిస్తు వస్తున్నారు.రోస్టర్ ప్రకారం గతంలో వరుసగా ఎస్సి మహిళా,జనరల్ మహిళ, బిసి జనరల్ కేటాయించారు. రోస్టర్ ప్రకారం ఈసారి గిరిజనులకు రిజర్వు అవుతుందని ప్రచారం జరుగుతోంది. ఎస్టీ అయితే డోర్నకల్ కు చెందిన గుగులోత్.లాలు డోర్నకల్ మండల పార్టీ అధ్యక్షులు జగదీష్ నాయక్ నాయక్, టౌన్ నుంచి వీరన్న నాయక్, కురవి మండలం నుంచి బాదవత్.రాముసాయక్ జనరల్ నుంచి కురవి మండల పార్టీ అధ్యక్షులు అంబటి.వీరభద్రం పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికల ముందు, పార్లమెంట్ ఎన్నికలకు ముందు పార్టీలో చేరిన మరికోంతమంది నేతలు కుడా నామినేటెడ్ పదవులపై భారీ ఆశలతో ఉన్నారు.

# మోగనున్న బడి గంట

మొదటి పేజీ తరువాయి..

స్వాగతం పలికేందుకు ఇటు సర్కారు... అటు కార్పొరేట్ పాఠశాలలు ముస్తాబవుతున్నాయి. ఓ వైపు ప్రైవేట్ పాఠశాలలు సకల సౌకర్యాలతో విద్యార్థుల తల్లిదండ్రులను రా రమ్మని... రారా రమ్మని స్వాగతం పలుకుతున్నాయి. మరో వైపు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలు సర్కార్ బడులు ఇంకా సౌకర్యాల లేమిలతో విద్యార్థులను అహ్వానిస్తున్నాయి. ఇప్పటికే ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు అడ్మిషన్ల ప్రక్రియను పూర్తి చేయగా సర్కారు బడులు మాత్రం ఆలంకరణలకు ఆదేశాల క్రమంలోనే ఉన్నాయనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. మరో వైపు కార్పొరేట్ పాఠశాలలు వేల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నా దీని పై విద్యా శాఖ మాత్రం కిమ్మనకుండా ఉందని తల్లిదండ్రులు వాపోతూ తమ తమ ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

### నేటి నుండి సందడి షురూ...

బుధవారం నుండి నూతన విద్యా సంవత్సరం అరంభం కానుంది. ప్రతి ఉదయం విద్యార్థు లు ఓ పక్క వారి తల్లిదండ్రులు మరో పక్క ఉరుకులు పెట్టనున్నారు. అటెన్షన్ ప్లీజ్ సైలెన్స్ ప్లీజ్ అంటూ టీచర్ల పని ప్రారంభం కానుంది. ఇక విద్యార్థులకు స్వాగతం పలికేందుకు ఇటు సర్కార్ అటు కార్పొరేట్ పాఠశాలలు ముస్తాబవుతున్నాయి.కార్పొరేట్ విద్యా సంస్థలు అడ్మిషన్లు వంటి ప్రక్రియ ను ఇప్పటికే పూర్తి చేశాయి. కొత్త విద్యార్థులను ఆకర్షించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి. పదో తరగతిలో సాధించిన ఫలితాలతో ఆకర్షణీయ ప్రకటనలు, పాంప్లెట్లతో ప్రచారం ప్రారంభించాయి.

### అటు అనందం...ఇటు ఆర్థిక ఒత్తిళ్లు...

నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైందంటే విద్యార్థుల తల్లిదండ్రులకు అనందంతో పాటు ఆర్థక ఒత్తిళ్లు తప్పవు. ఒక వైపు పిల్లలు పై తరగతుల్లో అడుగిడుతున్నారనే ఆనందం మరో వైపు స్కూల్ ఫీ జులు, పుస్తకాలు, స్టేషనరి ఇతర ఖర్చులతో పేద, మధ్య తరగతి కుటుంబా లకు భారంగా మారుతున్నాయి కొద్ది గొప్పో సంపాదనాపరులు పరిస్థితి ఇలా ఉంటే చాలీ చాలని వేతనాలతో కాలం గడిపే అసంఘటిత కార్మికులు,చిరుద్యోగుల పరిస్థితి మరింత దయనీయంగా తయారైంది. ఇద్దరు, ముగ్గురు పిల్లలున్న తల్లిదండ్రు లు చదువు కోసం సాదారణ బడ్జెట్ స్కూల్లోనే వేలాదిపైగా ఖర్చుచేయాల్సి రావడంతో భరించలేని ఒత్తిడి వెంటాడుతుంది. కార్పొరేట్ స్కూళ్లలో చదివించే వారికి సైతం ప్రతి విద్యా సంవత్సరం లక్షకు పైగాఖర్చు పెట్టాల్సి వస్తోందనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. అయితే ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు ఈ సారి కూడా ఫీజులు భారీగా పెంచాయి.

### తొమ్మిదింటికే బడి గంటలు

రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల పని వేళ ల్లో మార్పు చేసింది. ప్రాథమిక , ప్రాథమికొన్నత బడుల పని వేళ లను మళ్లీ మార్చింది. జూన్ 12 నుండి పాఠశాలలు పున : ప్రారంభం కానున్న నేపథ్యం లో అధికారులు తాజాగా పాఠశాల విద్య ఆకాడమిక్ క్యాలెండర్ ప్రకటించారు. ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రాథమికక , ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఉదయం 9 గంట లకే బడి గంట లు మోగనుంది.



## ఎంసెట్ ఫలితలాల్లో ఉత్తమ ర్యాంక్ సాధించిన విద్యార్థిని అభినందించిన ఎంపీ డా. కడియం కావ్య

వేలేరు. జూన్ 11 సూర్య న్యూస్ : ఇటీవల విడుదలైన ఎంసెట్ ఫలితాల్లో వేలేరు మండలం, మల్లికుదుర్ల గ్రామానికి చెందిన గోదల వీరారెడ్డి కుమారుడు మనిలేశ్ రెడ్డి ఉత్తమ ర్యాంకు సాధించడంతో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య విద్యార్థిని అభినందించారు. క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా సూచించారు. గతంలో కడియం ఫౌండేషన్ ద్వారా విద్యార్థికి ఆర్థిక సహాయ సహాయాన్ని అందించిన ఎంపీ డాక్టర్ కావ్య , భవిష్యత్ లో ను ఆ విద్యార్థి ఉన్నత చదువుకు అండగా నిలుస్తానాని హామీ ఇచ్చారు...ఈ కార్యక్రమం లో మాజి సర్పంచ్ గోదల రాజిరెడ్డి, బొజ్జ సమ్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో పనిచేసి సమస్యలు పరిష్కరించాలి

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జూన్ 11 మేజర్ న్యూస్: అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో జడ్పీ వైస్ చైర్మన్ కల్లెపు శోభ అధ్యక్షత న జరిగిన జిల్లా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు.ఈ సమావేశంలో పలు శాఖల అంశాలు, అభివృద్ధి కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ≂ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల లకు నూతన హంగులు ఏర్పడ్డాయని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం పెంచేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి పాఠశాలలను సర్వాంగ సుందరంగా తీర్చడానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మహిళా స్వయం సంఘాల ద్వారా పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టించి అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న పనులను విద్యాశాఖ అధికారులు, సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని పెండింగ్ లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు.బుధవారం పాఠశాలలు పునః ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని, పాఠశాలను సందర్శించి పండుగ వాతావరణంలో విద్యార్థులకు స్వాగతం పలకాలని తెలిపారు. మండల స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయ ఖాళీల వివరాల నివేదిక అందించాలని ఖాళీలు నింపడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. అలాగే జిల్లా పరిధిలోని మోడల్ స్కూల్ లలో, ఇతర ప్రభుత్వ గురుకులాలలో నిరుపేద విద్యార్థులు చదువుకోవడానికి సీట్ల సర్దుబాటును జిల్లా కలెక్టర్ ద్వారానే కేటాయించే విధంగా పభుత్వం నుండి ఉత్తర్వులు తెస్తామని అన్నారు. వానాకాలం మొదలైనందున వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వ్యాప్తంగా 2 లక్షల 43 వేల ఎకరాలలో పంట సాగు జరుగుతుందనీ ఎరువులు, యూరియా అందుబాటు లో ఉంచుకోవాలని, విత్తనాలకు కొరత లేకుండా చూడాలని ఇప్పటికే వ్యవసాయ శాఖ కమిషనర్ తో మాట్లాడి 3 వేల పత్తి గింజల ప్యాకెట్లు మన జిల్లాకు కేటాయించమని కోరడం జరిగిందన్నారు. రైతులు దొడ్డు వడ్లు కాకుండా సన్న వడ్లు పండించే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు సూచనలు ఇవ్వాలని రాబోయే ఆర్థిక సంవత్సరం నుండి పాఠశాలలకు, హాస్టల్ లకు, రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం అందించడం జరుగుతుందని ప్రభుత్వంసన్న వడ్లు పండించే రైతులకు 500 బోనస్ ప్రకటించిందని తెలిపారు. ఇరిగేషన్ ,అగ్రికల్చర్, రెవెన్యూ శాఖల అధికారులు 500 ఎకరాల ఆయకట్టు దాటిన చెరువుల కింద సాగవుతున్న పొలాల్లో వరి నాట్లు వేసే విధంగా తై బందీ చేయాలని రైతులు ముందస్తుగా వరి నాట్లు వేసే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ముందస్తు పంటలు సాగు వల్ల.ప్రకృతి వైపరీత్యాల నుండి పంటలను కాపాడుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు.ఫర్టిలైజర్ దుకాణాలలో రైతులను మోసం చేసి నకిలీ విత్తనాలు అమ్మకుండా చర్యలు చేపట్టాలని నకిలీ విత్తనాలు అమ్మిన, విత్తనాలను అధిక ధరకు విక్రయించినా, కృత్రిమ విత్తనాల కొరత సృష్టించిన పీ.డీ యాక్ట్ నమోదు చేస్తామని తెలిపారు.ములుగు, భూపాలపల్లి, మంథని మూడు నియోజకవర్గాల పరిధిలోని 36 వేల ఎకరాలలో ఉన్నగ్యాప్ ఆయకట్ట పనులను చేపట్టడానికి 512 కోట్లతో అంచనాలు తయారు చేయడం జరిగిందని, తొందరలోనే నిధులు మంజూరు చేయాలని దానితో పాటు డిబిఎం 38 చివరి అయకట్టు వరకు నీరందించేందుకు కావలసిన ప్రతిపాదనలు తయారు చేసి అందిస్తే సీఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడి నిధులు మంజూరుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మొరంచ వాగు పై ఉన్న నాలుగు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులలో ట్రాన్స్ఫార్మర్ లలో దొంగతనం జరిగిన విషయం తెలుసుకొని ఇరిగేషన్ ఆధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రాన్స్ఫార్మర్లలో దొంగతనం చేసిన వ్యక్తులపై పోలీసు కేసు నమోదు చేయాలని లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు వద్ద ప్రభుత్వం నుండి ఒక వ్యక్తికి



బాధ్యతలు అప్పగించాలని, సీ.సీ కెమెరా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఈ మధ్యకాలంలో ఇటుక బట్టీల యజమానులు చెరువుల నుండి అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని, చెరువుల నుండి రైతులు మాత్రమే మట్టి తీసుకెళ్ళాలని ఇటుక బట్టిలకు మట్టి తరలిస్తే పోలిస్ కేసు నమోదుతో పాటు వాహనాలను సీజ్ చేయాలని ఆదేశించారు. వానకాలాన్ని దృష్టిలో ఉంచుకొని సీజనల్ వ్యాధుల పట్ల వైద్యశాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని అత్యవసర మందులు అందుబాటులో ఉంచుకోవాలని, వానా కాలంలో ప్రబలే వ్యాధుల గురించి గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామస్థాయిలో మెడికల్ క్యాంపులు నిర్వహించి జ్వరం ఇతరత్రా వ్యాధుల బారిన పడిన వారికి చికిత్స అందించాలన్నారు.దోమల నివారణ చర్యలు , కలిషితనీరు, అంటు వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వ్యాధులు ప్రబలిన గ్రామాలను గుర్తించి దోమల నివారణకు ఫాగింగ్ చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు జెడ్పీ సీఈవో విజయలక్ష్మి, జడ్పిటిసిలు, ఎంపీపీలు , జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాప్యంలో మాకు రక్షణ కరువైంది

### బాధితురాలు బానోతు కాంతి



నెల్లికుదురు జూన్ 11 మేజర్ న్యూస్(సూర్య): మండలంలోనిబోటిమీదతండా శివారుకొండెంగలగుట్ట తండాకు చెందినబానోతు క్రాంతి మోహన్ దంపతులు తమకు వృద్ధాప్యంలో రక్షణ కరువైందనిఆవేదన వ్యక్తపరుస్తున్నారు. మంగళవారం మండల కేంద్రంలోనిపోలీస్ స్టేషన్లో వారికి అన్యాయం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలనిస్థానిక ఎస్త్సైక్రాంతి కిరణ్ కి ఫిర్యాదు చేశామని తెలిపారు .అనంతరంబాధితులు మాట్లాడుతూతమకి ముగ్గురు కుమారులు ఈర్య,మాలు,రాజు లనితనకున్న ఎనిమిది ఎకరాలు పంచేసినట్లు, పొలం పోను తమకు ఉన్న ఎనిమిదిగుంటల ఇంటి స్థలంలోనివసిస్తున్నట్లు తెలిపారు. వారి ఆలనా పాలన చిన్న కుమారుడు రాజు చూస్తున్నాడని అన్నారు. గతంలోరెండవ కుమారుడు మాలుమా వద్ద నుండిలక్ష రూపాయలు అప్పుగా తీసుకున్నారని,తిరిగి ఇవ్వమని అడిగితేపెద్ద కొడుకు ఏరియా సహాయం తీసుకునిమీకు ఇచ్చేది లేదనిబెదిరిస్తున్నట్లు తెలిపారు.ఈర్యా తన పొలం నుండి పోకుండా కంప వేస్తూఅడుగేస్తే గొడ్డలితో నరికేస్తాను బెదిరిస్తున్నాడని వాపోయారు.మా ఆరోగ్యం నిమిత్తం ఎనిమిది గంటల స్థలాన్ని అమ్ముకొని వైద్యం చేయించుకుంటామంటేస్థలాన్ని అమ్మకుండా చేస్తున్నారని అన్నారు. ఎలాగైనామా డబ్బులు మాకుఇచ్చేలా చూసి,న్యాయం జరిగేలా చేయాలని కోరారు.

# కేసముద్రం స్టేషన్ జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయుల బడిబాట



### కరపత్రాలతో ఇంటింట ప్రచారం

### ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని విజ్ఞప్తి

కేసముద్రం, జూన్ 11, మేజర్ న్యూస్ (సూర్య): ప్రొఫెసర్ జయశంకర్ బాడిబాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం కేసముద్రం స్టేషన్ జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులు కేసముద్రం స్టేషన్, అమీనాపురం గ్రామాలలో బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించండి అంటూ ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి తమ పాఠశాల విద్యార్థులు గత విద్యా సంవత్సరం 10వ తరగతి వార్షిక పలితాలలో సాధించిన ప్రగతి,పాఠశాల లోని మౌలిక వసతులను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరిస్తూ పిల్లలను తమ పాఠశాలలో చేర్పించి వారి బంగారు భవితకు పునాది వేయాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులలో అన్ని రంగాలలో ప్రతిభ ఉంటుందని,కావున మన ఊరు మన బడి అయిన మన ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పించి వారి సర్వతోముఖాభివృద్ధికి బాటలు వేయాలని పాఠశాల ప్రధానోపా ధ్యాయులు బి.రాజు విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, కృష్ణవేణి,మధు, యాదగిరి, మదన్మోహన్, శ్రీనివాసులు, ముదిగిరి సదయ్య, సురేష్, బొల్లెద్దు చందర్, భద్రాసింగ్, లక్ష్మి కుమారి, శ్రీవిద్య, సత్యనారాయణ,జుబేర్ అలీ లు, సీఆర్పీ సుల్తానా పాల్గొన్నారు.

## మార్కెట్ కార్యాలయం వద్ద

# హమాలీలు,దడువాయిల ధర్నా



కేసముద్రం, జూన్ 11, మేజర్ న్యూస్ (సూర్య): వ్యాపారస్తులు వే బ్రిడ్జిల ద్వారా కొనుగోలు చేసిన సరుకులకు రైతుల వద్ద నుండి కార్మికుల పేరుతో కటింగ్ చేసిన రూపాయలను కార్మికులకే ఇవ్వాలని, అదేవిధంగా మార్కెట్ రేట్లు పెంపుదల విషయంలో డిఎమ్ఓ అగ్రిమెంట్ చేయవలసి ఉండగా నెలల తరబడి పెండింగ్ పెట్టడం ఏమిటని ప్రశ్నిస్తూ మంగళవారం హమాలీలు , దడవాయిలు కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఐసిటియు జిల్లా అధ్యక్షులు కంచ వెంకన్న విషయాన్ని మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి అమరలింగేశ్వర రావు దృష్టికి తీసుకువెళ్లి మాట్లాడుతూ..ఇదే విధంగా కాలయాపన చేసుకుంటూ పోతే పరిశ్రమలు,వ్యవసాయ మార్కెట్ ను బంద్ చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో హమాలీల నుండి వేల్పుల వెంకన్న, సముద్రాల మల్లయ్య, గుగులోతు లక్ష్మణ్, సాంబయ్య,ఎస్కే పాషా , ఉప్పలయ్య, దడవాయిల నుండి సంఘం అధ్యక్షులు ఆంగోత్ మంగీలాల్, కంది వెంకన్న, శ్రీనివాసు, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి వైస్ ఎంపీపీ సుధీర్ రెడ్డి ఆర్థిక సాయం

స్టేషన్ ఘనపూర్, జూన్ 11,మేజర్ న్యూస్ (సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం తాటికొండ గ్రామంలోని దొమ్మాట బుచ్చమ్మ అనారోగ్య కారణాలతో మృతి చెందారు. ఈ సందర్భంగా మంగళవారం వైస్ ఎంపీపీ చల్ల సుధీర్ రెడ్డి బుచ్చమ్మ భౌతిక కాయాన్ని సందర్శించి సంతాపం తెలుయజేశారు.బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తక్షణ ఖర్చుల నిమిత్తం 5000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు బొంగోని యాదగిరి గౌడ్, పొన్నం శ్రీనివాస్ , మూసిని స్వామి గౌడ్, పొన్నం రఘు గౌడ్, బూరుగు మల్లయ్య, కుసుమ రమేష్, బైరగోని లక్ష్మణ్ గౌడ్, బొంగోని సుధీర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జీలుగలు, పెసర్లు సరిపోను అందించాలి

### నకిలీ విత్తనాలు అమ్మే ఫర్టిలైజర్ షాపులపై చర్యలు తీసుకోవాలి

### ఎంసిపిఐయు మండల కార్యదర్శి జన్ను రమేష్



చెన్నారావుపేట జూన్ 11 (సూర్య మేజర్ న్యూస్): రైతులకు జీలుగలు, పెసర్లు సరిపోను అందించాలని నకిలీ విత్తనాలు అమ్మే ఫర్టిలైజర్ షాపుల యజమానుల పై చర్యలు తీసుకోవాలని ఎంసిపిఐయు మండల కార్యదర్శి జన్ను రమేష్ అన్నారు. మంగళవారంచెన్నారావుపేట మండల వ్యవసాయ అధికారికి ఎం సిపిఐయు ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.రైతులకు జీలుగలు, పెసర్ల అదనపు కోటాను పెంచి అందరికి సరిపోను అందించాలన్నారు. అదేవిధంగా రైతులకు సబ్సిడి కింద వ్యవసాయ పనిముట్లు, పరదాలు, పంపులు, నాగళ్లు అందించాలన్నారు. అంతేకాకనకిలీ విత్తనాలు అమ్మే ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసి తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీ ధరలకంటే అధిక ధరలకు అమ్మే షాపులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే రైతులకు పంటలపై అవగాహన సదస్సులు నిర్వహించి భూసార పరీక్షలు నిర్వహించుకునేందుకు అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎం సిపిఐయు నాయకులు మొర్రి శ్రీను, సాంబయ్య, అచ్చా నాయక్, గోరెమియా, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే చల్లా పరామర్శ



ఆత్మకూర్ 11, (సూర్య న్యూస్): ఆత్మకూరు మండల కేంద్రంలో బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు పాపాని రవీందర్ తల్లి పాపాని లలిత గత ఐదు రోజుల క్రితం మృతి చెందారు. కాగా విషయం తెలుసుకున్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మంగళవారం లలిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా లలిత చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఆమె మృతికి గల కారణాలను కుటుంబసభ్యులను మాజీ ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు గండు రామకృష్ణ, డాక్టర్ పైడి, రేవూరి ప్రవీణ్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

## బోర్ కున్న వైర్లు కట్ చేసి ఎత్తుకెళ్లిన దొంగలు



గీసుగొండ జూన్11 (సూర్య): మండలంలోని శాయంపేట హవేలీ గ్రామంలో రెండు నెలల క్రితం ఎంపీపీ నిధులతో బీసీ స్మశాన వాటికలో ఏర్పాటు చేసిన బోరు వైర్లను సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు బోరుకున్న వైర్లను కట్ చేసి దొంగలించారని శాయంపేట గ్రామ ఎంపిటిసి కాగిత బిక్షపతి తెలిపారు. తెలిసిన వారే ఈ పని చేయించారని, గ్రామ అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. గ్రామ అభివృద్ధికి సహకరించాలి కానీ ఇలా చేయడం సరైంది కాదని అన్నారు.ఇదే విషయమై గీసుగొండ పోలీస్ స్టేషన్లో గ్రామస్తులతో కలిసి ఫిర్యాదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

## కేసముద్రంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలి

### ప్రమాదశాత్తు దగ్ధమైన హాస్పిటల్, మెడికల్ షాప్ యాజమానులను ప్రభుత్వం ఆదుకోవాలి: మంద భాస్కర్



కేసముద్రం, జూన్ 11, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రాన్ని తక్షణమే ఏర్పాటు చేయాలని సిపిఐ మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కేసముద్రం మండల కేంద్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న మండలమని అన్నారు. మండల కేంద్రంలో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన వ్యవసాయ మార్కెట్ ఉన్నందున దానికి అనుసంధానంగా రైస్ మిల్లులు, ట్రేడింగ్ కంపెనీలు, మిల్లులు, బట్టల షాపులు, కిరాణం, ఎరువుల దుకాణాలతో పాటు వివిధ రకాల షాపులు ఉన్నాయని,ఇట్టి షాప్ లను నమ్ముకొని వేలాదిమంది జీవనాన్ని కొనసాగిస్తున్నారన్నారు. మండలంలో అగ్నిమాపక కేంద్రం లేకపోవడం వలన గతంలో, ప్రస్తుతం అనేక అగ్ని ప్రమాదాలు జరిగాయని దీని ద్వారా లక్షలాది రూపాయల నష్టం వాటిలిందన్నారు.గతంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు కోసం స్థల పరిశీలన సంబంధిత రెవెన్యూ శాఖ అధికారులు చేపట్టి స్థలాన్ని గుర్తించినప్పటికీ నేటికీ నిర్మాణం కాకపోవడం బాధాకరమన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు కోసం ప్రగల్బాలు పలికింది తప్ప ఒక్క అడుగు కూడా ముందుకేసి నిర్మాణం చేపట్టకపోవడం సిగ్గుచేటు అన్నారు. గత ప్రభుత్వ మాదిరిగా కాకుండా ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వమైనా ప్రజా అవసరాల నిమిత్తం మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా మొన్న వ్యవసాయ మార్కెట్ ఎదురుగా ఉన్న హాస్పిటల్, మెడికల్ షాప్ అగ్ని ప్రమాదానికి గురైనందున బాధితులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని మంద భాస్కర్ కోరారు.

## చర్లపల్లి గ్రామంలో వినూత్న రీతిలో బడిబాట ప్రచారం

### ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్



పరకాల రూరల్ జూన్ 11 మేజర్ న్యూస్: నడికుడ మండలం చర్లపల్లి గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ వినూత్న రీతిలో బడిబాట కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. తన మోటార్ సైకిల్ పై మైక్ ను కట్టుకొని చర్లపల్లి గ్రామంలో వీధి ,వీధి తిరుగుతూ, ఇంటింటికి పోయి విద్యార్థులను నమోదు చేసుకోవడం జరిగింది. ప్రభుత్వ పాఠశాల యొక్క ప్రత్యేకతలను మరియు ప్రభుత్వ పాఠశాలల యొక్క గొప్పతనాన్ని తెలియజేస్తున్నటువంటి పాటలను తల్లిదండ్రులకు వినిపిస్తూ వారిని ఆకర్షించుకోవడమే కాకుండా విద్యార్థులను నమోదు చేసుకోవడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ చేసే వినూత్న బడిబాట ప్రచారానికి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అన్ని గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు ఈ మాదిరిగా చేస్తే ప్రభుత్వపాఠశాలలు ముందుకు సాగుతాయని గ్రామ ప్రజలు తెలియజేశారు.



# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### వైస్ ఎంపీపీ చల్ల సుధీర్ రెడ్డి

స్టేషన్ ఘనపూర్, జూన్ 11,మేజర్ న్యూస్(సూర్య): ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైస్ ఎంపీపీ చల్ల సుధీర్ రెడ్డి అన్నారు.జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలంలోని తాటికొండ గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ ప్రత్యేకాధికారి చుక్క ప్రజ్వల్ ఆధ్వర్యంలో మంగళవారం సాధారణ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశనికి ముఖ్య అతిధిగా వైస్ ఎంపీపీ చల్ల సుధీర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. గ్రామంలోని మిషన్ భగీరథ ఇంటింటి టాప్ కనెక్షన్ సర్వే గురించి, తాగునీటి సరఫరా,తడి చెత్త -పొడి చెత్తను వేరుచేయుటపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. పారిశుద్ధ్య పనులు,వీధి దీపాల నిర్వహణ, హరితహారం మొక్కల నాటుట,ఉపాధి హామీ పనులు , వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల,గురించి ఇంటింటికి ఆశా వర్కర్లు వివరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జెల్లెల్ల శేఖర్, అంగన్వాడీ టీచర్లు ధనలక్ష్మి, అరుణ,పద్మ, లలిత, సులోచన,ఏఎన్ఎం ఏలీషా ,ఆశ కార్యకర్తలు మాధవి, సబీనా, జ్యోతి, రాణి, విఓఏలు అక్కినపల్లి సరిత,



ఉమ్మగోని సుమతి, మారపాక హైమావతి, గ్రామ కారోబార్ ఎండి సలీం,బిల్లుకలెక్టర్ పోకలనరేష్, గ్రామ సిబ్బంది తదితరులు పాలుగోన్నారు.

# మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గుడుంబా స్థావరాలపై దాడులు

మహబూబాబాద్, రూరల్, జూన్ 11,మేజర్ న్యూస్ (సూర్య): మంగళవారం మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గుడుంబా నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మహబూబాబాద్ మండలం లోని ఏటిగడ్డ తండా, గిరి ప్రసాద్ నగర్ కాలనీ, సలార్ తండా, చిట్యాల గోపయ్య నగర్ మరియు కురవి మండలంలోని జగ్య తండాలో తెలంగాణ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కమలాసన్ రెడ్డి ఆదేశాల మేరకు మరియు మహబూబాబాద్ డిపిఈఓ కిరణ్ ఆధ్వర్యంలో ఎస్ టి ఎఫ్ - హైదరాబాద్, డిటిఎఫ్-మహబూబాబాద్ ఎస్ హెచ్ ఓ మహబూబాబాద్ టీమ్స్ సంయుక్తంగా గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించి 04గురు ముద్దాయిలను అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేయనైనది, 35 లీటర్ల సారాయి, 1టీవీఎస్ ఎక్సెల్ స్వాధీనం చేసుకుని 2000 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేయడం జరిగింది.తర్వాత





జిల్లా ఎక్సైజ్ అధికారి బి. కిరణ్ ఎక్సైజ్ సిఐ చిరంజీవి గార్ల ఆధ్వర్యంలో ఏటిగడ్డ తండాలో గుడుంబా నిర్మూలన మరియు గుడుంబా దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

**ఇట్టి దాడుల్లో పట్టుబడిన వారి వివరాలు**

1) బానోత్ కిస్టు జగ్య తండా.2) బానోతు రజిత చిట్యాల గోపయ్య నగర్.3) బానోతు సిల్కీ ఏటిగడ్డ తండా.4) గుగులోతు జగ్గమ్మ గిరి ప్రసాద్ నగర్ కాలనీ. ఇట్టి దాడుల్లో పాల్గొన్న అధికారులు కిరణ్ డిఈపిఓ మహబూబాబాద్. చిరంజీవి ఎస్ హెచ్ ఓ మహబూబాబాద్. నీరజ డిటిఎఫ్ సిఐ మహబూబాబాద్. వెంకటేశ్వర్లు ఎస్టిఎఫ్ సిఐ హైదరాబాద్. మౌనిక పి ఈఎస్ఐ మహబూబాబాద్. కిరీటి పి ఈఎస్ఐ మహబూబాబాద్. శివకృష్ణ పి ఈఎస్ఐ హైదరాబాద్. మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రయివేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

### హ్యూమన్ రైట్స్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్




కేసముద్రం, జూన్ 11, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ నియమ నిభంధనలు పాటించకుండా సామాన్య,నిరుపేద విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తూ పుట్టగొడుగుల్లా వెలసిన ప్రయివేటు విద్యాసంస్థల యాజమాన్యాలపై విద్యాశాఖ అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ డిమాండ్ చేశారు. మంగళవారం విష్ణువర్ధన్ మాట్లాడుతూ...కేసముద్రం మండల పరిధిలో, జిల్లా వ్యాప్తంగా ప్రయివేటు పాఠశాలల యాజమా న్యాలు సాధారణ, మధ్య తరగతి విద్యార్థుల తల్లిదండ్రుల నుండి నర్సరీ నుండి మొదలుకొని 10వ తరగతి వరకు నాణ్యత గల విద్యను అందిస్తామని చెప్తూ నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులను వసూలు చేస్తున్నారని ఆరోపించారు. మండల కేంద్రం లోని ఒక ప్రముఖ విద్యాసంస్థ నర్సరీ విద్యార్థుల కు రూ.17500 మొదలుకొని 10వ,తరగతి వారికి రూ.85 వేలు అని బాహాటంగానే ఫీజుల ధరలు చూపే బోర్డులను ప్రదర్శిస్తున్నారని అన్నారు. అదేవిధంగా పాఠశాలల్లో చేరిన ప్పటి నుండి విద్యాసంవత్సరం ముగిసే వరకు ఇంకా లెక్కలేనన్ని ఫీజులు వసూళ్లకు పాల్పడుతూ ఒకవేళ ఫీజులు కట్టలేని పరిస్థి తిలో ఉన్న విద్యార్థులను తోటి విద్యార్థుల ముందు చిన్న చూపు చూడడం,పరీక్షలకు హాజరు కాని వ్వకపోడం వంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా తల్లిదండ్రులు మేల్కొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తూ, నాణ్యమైన విద్య ను అందించాలనే ప్రణాళికతో ముందుకు పోతున్నారని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చదువు కోవడానికి సహకరించాలని ఆయన కోరారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా ప్రయివేటు విద్యాసంస్థలల్లో చదివే జర్నలిస్టు ల పిల్లలకు రాయితీతో కూడిన ఫీజులను అందించాలని ఆయన డిమాండ్ చేశారు. తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రయివేటు విద్యాసంస్థల ఆర్థిక దోపిడీ ని అరికట్టే చర్యలు తీసుకోవాలని విష్ణువర్ధన్ కోరారు.

## జీలుగ విత్తనాలపై విజిలెన్స్ దర్యాప్తు చేయాలి

### ధరణి సమస్యలు పరిష్కరించాలి

### మహబూబాబాద్ జడ్ పి.ఫ్లోర్ లీడర్ మంగళంపల్లి.శ్రీనివాస్





తొర్రూరు జూన్11.మేజర్ యూస్ (సూర్య.): తొర్రూర్ జడ్పిటిసి మహబూబాబాద్ జిల్లా ఫ్లోర్ లీడర్ మంగలపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ మాట్లాడుతూ తొర్రూర్ ఆగ్రోసు సెంటర్లు మూడు.. ఒకటి పిఏసిఎస్ లోని ప్రభుత్వం కేటాయించిన జీలుగా విత్తనాలను అధికారులు బ్లాక్ మార్కెట్కు తరలించి అధిక ధరలకు అమ్ముకొని , రైతులకు తీవ్ర నష్టం కలిగించారని జీలుగా విత్తనాల కుంభకోణంపై విజిలెన్స్ అధికారులు దర్యాప్తు చేసి 600 జీలుగా విత్తనాల ను రైతుల కు అందే విధంగా చూడాలని అధికారులను కోరారు.కుంభకోణం పై కలెక్టర్ తగు చర్యలు తీసుకోవాలని కోరినారు.గత యేడు నెలలు గ కలెక్టర్ ఆధీనం లో ఉన్న జిల్లా లోని 2200ధరణి సమస్యల ను తక్షణమే పరిష్కరించాలని కలెక్టర్ కు విన్నపం అని తెలిపినారు.

## నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై పిడి యాక్ట్ కేసు నమోదు చేయాలి

### రైతులకు రుణమాఫీ చేయాలి

### రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాదారపు మల్లయ్య


భూపాలపల్లి రూరల్ జూన్ 11 మేజర్ న్యూస్ సూర్య :నకిలీ విత్తనాలు, పురుగు మందులు అరికట్టాలని తెలంగాణ రైతు సంఘం భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షులు రాదారం మల్లయ్య మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు . ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ వర్షాకాల సీజన్ ప్రారంభమైనందున రైతులు పంట పండించడానికి విత్తనాలు కొనుగోలు చేస్తారని, నకిలీ విత్తనాలు ,పురుగుమందులు విక్రయించకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరం నకిలీ పురుగు మందులు ,నకిలీ విత్తనాలు కొనుగోలు చేసిన రైతులు లక్షల పెట్టుబడి పెట్టి,ఆరుగాలం కష్టపడి నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లక్షలు పెట్టుబడులు పెట్టి మోసపోతున్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని నకిలీ మందులు అమ్ముతున్న వారిపై పిడియాక్ట్ కేసులు నమోదు చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతుకు రుణమాఫీ చేస్తానన్న మాటను నిలబెట్టుకోవాలని ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేయాలని అన్నారు. రైతులకు మళ్లీ రుణాలు ఇచ్చి వారిని ఆదుకోవాలని కోరారు.

# రైతు నేస్తాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### మంత్రి తుమ్మలతో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య



నర్సంపేట జూన్ 11 మేజర్ న్యూస్ (సూర్య): రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్యసూచించారు.మంగళవారం హైదరాబాద్ నుండి నిర్వహించిన రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ లో తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో విస్తరణ కార్యకలాపాలు బలోపేతం చేయడం కోసం, రైతులలో నూతన సాంకేతిక పరిజ్ఞానంపై విస్తృత అవగాహన కల్పించుటకు పలు సూచనలు చేశారు. నర్సంపేట కేంద్రంలోని రైతు వేదిక నుండి రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జిల్లా వ్యవసాయ అధికారి ఉషా దయాల్ తో కలిసి హాజరయ్యారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులు ఆవిష్కరణలు క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడం కొరకు ప్రతి మంగళవారం, శుక్రవారం విస్తరణాధికారులు రైతులతో రైతు నేస్తం పేరిట రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిర్వహి స్తున్నట్లు తెలిపారు. సాగు రంగానికి సాంకేతికతను అనుసంధానం చేస్తూ రైతు సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఉద్దేశంతో నిర్వహిస్తున్నట్లు, రైతులు వ్యవసాయ రంగంతో పాటు అనుబంధంగా చేపలు పాడి పశువుల పెంపకం వంటివి చేపట్టాలన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి పొందేలా రైతులు నూతన అలవాట్లను విధానాలను అలవాటు చేసుకోవాలని సూచించారు. రైతు నేస్తం కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు అధికారులు పాల్గొంటా రని, రైతులు సమస్యలను వారి దృష్టికి పరిష్కరించుకోవాలన్నారు.



విత్తన దుకాణాలను తనిఖీ చేసిన కలెక్టర్ ప్రావీణ్య

మండల కేంద్రంలోని పలు విత్తనాలు విక్రయించే డీలర్ షాపులను, ఆగ్రో సెంటర్లను వరంగల్ జిల్లా కలెక్టర్ టీ ప్రావీణ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా వ్యవసాయ అధికారి ఉషా దయాలతో కలిసి విత్తనాల, యూరియా స్టాక్ రిజిస్టర్ల ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎవరు నకిలీ విత్తనాలు విక్రయించిన కఠిన చర్యలు తప్పవని, సంబంధిత షాప్ ను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. రైతులు ప్రసిద్ధిలేని విత్తనాలు కొనుగోలు చేయకూడదని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమాల్లో ఆర్డీఓ కృష్ణవేణి, వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సమస్యలపై కలెక్టరేట్ ఎదుట ధర్నా

### ఏఐకెఎమ్ఎస్ రాష్ట్ర కోశాధికారి నందగిరి

### వెంకటేశ్వర్లు జిల్లా కార్యదర్శి జి సక్రు

మహబూబాబాద్, రూరల్, జూన్ 11,మేజర్ న్యూస్ (సూర్య): జిల్లాలోని రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యల సాధనకై ఈరోజు మహబూబాబాద్ కలెక్టర్ గారి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించిన అనంతరం ఏ ఐ కె ఎమ్ ఎస్ రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి జి సక్రు గారలు మాట్లాడుతూ రైతులకు మండల వ్యవసాయ శాఖ ద్వారా అన్ని రకాల పంట విత్తనాలను సబ్సిడీపై నాణ్యమైన రకాలను సకాలంలో అందరికీ అందించేటట్లు చర్యలు తీసుకోవాలని, సొసైటీల ద్వారా తక్కువ ధరలకు ఎరువులను అందించాలని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు పంటలపై ఐదు వందల రూపాయల బోనస్సు వెంటనే రైతులందరికీ వారి అకౌంట్లో జమ చేయాలని పట్టణాలలో మండల కేంద్రాలలో నకిలీ విత్తనాలు, కల్తీ ఎరువులను విక్రయించే షాపులపై ఉక్కు పాదం మోపాలని, రైతుబంధు సాయంను ఈ ఖరీఫ్ సీజన్కు గాను వెంటనే రైతుల అకౌంట్లో






జమ చేయాలని, ముందస్తుగానే పంటల మద్దతు ధర ప్రకటించాలని, రైతుల పాత రుణాలను మాఫీ చేసి కొత్త రుణాలను అందించాలని మరియు వ్యవసాయ అధికారులు,విస్తరణ అధికారులు రైతు క్షేత్రాలలో మమేకమై రైతుల భూముల భూసార పరీక్షలను నిర్వహించి, రైతు సమస్యలను తీర్చి మంచి పంటలు దిగుబడికై రైతులందరినీ సమన్వయ పరుస్తూ గ్రామ గ్రామాలలో సమావేశాలను,రచ్చబండలను నిర్వహించి తగు సలహా సూచనలను అందించి మండల కేంద్రాలలోని విత్తన ఎరువుల షాపుల పై పర్యవేక్షణ పెంచాలని డిమాండ్ చేశారు.ధర్నా అనంతరం పై డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ గారికి అందించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు మురళి, తోకల వెంకన్న, బట్టు వెంకన్న, ఎస్కే బాబు తదితరులు పాల్గొన్నారు.

## సాంబ రెడ్డికి నివాళులు అర్పించిన చల్లా



పరకాల రూరల్ జూన్ 11 మేజర్ న్యూస్: నడికూడ మండలం రాయపర్తి గ్రామంలో కుటుంబ కలహాలతో ఆత్మహత్య చేసుకున్న సీనియర్ రాజకీయ నాయకులు చేలుమల్ల సాంబరెడ్డి మృత దేహాన్ని మంగళవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సందర్శించి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అదేవిధంగా పలు రాజకీయ పార్టీ నేతలు సాంబ రెడ్డి పార్థివదేహాన్ని సందర్శించి ఘన నివాళులు అర్పించారు బీఆర్ఎస్ బిజెపి నేతలు తదితరులు వారి అంతిమయాత్రలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల్ని చేర్పించాలి




కాటారం, జూన్ 11, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలం రేగుల గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని బూడిద పల్లి గ్రామంలో మంగళవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ధన్వాడ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి పాల్గొని మాట్లాడారు ఐదు సంవత్సరాలు పూర్తి అయిన పిల్లలను బడిలో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో విద్యను బలోపేతం చేసేందుకు తీసుకుంటున్న చర్యలను తల్లిదండ్రులకు అవగాహన కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ముత్తయ్య, మండల కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కో కన్వీనర్ రాజ్ కుమార్ యాదవ్, దోమ సంపత్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘునందన్, ప్రజాప్రతినిధులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ ఇంటింటి సర్వేను పరిశీలించిన మండల ప్రత్యేక అధికారి వెంకటనారాయణ



పరకాల రూరల్ జూన్ 11 మేజర్ న్యూస్: మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి ఇచ్చిన నల్లా కనెక్షన్లు సర్వే చేసి రిపోర్ట్ త్వరగా పంపించాలని మండల ప్రత్యేక అధికారి డాక్టర్ వెంకటనారాయణ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూజిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పరకాల మం డల పరిధిలోని అన్ని గ్రామాలలో మిషన్ భగీరథ పథకం కింద ఇంటింటికి నల్లాలు ఉన్నాయా లేదా ఉంటే నల్లాల ద్వారా నీల్లు ప్రతి రోజూ వస్తున్నాయి లేదా సర్వే చేసి రిపోర్ట్ పంపించాలని పంచాయతీ కార్యదర్శులు మరియు అంగ న్వాడీ టీచర్లు సర్వే చేసి త్వరగా పంపించాలని ఆదేశించారు . అన్ని గ్రామాలలో మూడు నాలుగు రోజులలో సర్వేలు పూర్తి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు, మండల పంచాయతీ అధికారి ఇమ్మడి భాస్కర్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద విద్యార్థులకు అండగా కాంగ్రెస్ పార్టీ

### కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా నాయకులు ఎర్రబెల్లి మనోజ్

తాడ్వాయి జూన్ 11మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని నార్లపూరు గ్రామానికి చెందిన పేదింటి బిడ్డ చదువుల తల్లి సంకే పల్లవి ఐఐటి ముంబాయి ఎంటెక్ ఇన్ టెక్నాలజీ అండ్ డెవలప్మెంట్,గేట్ ఓవరాల్ ర్యాంక్ 104 సాధించి సీటు సంపాదించి నందుకు కాంగ్రెస్ పార్టి ములుగు జిల్లా నాయకులు ఎర్రబెల్లి మనోజు పెద్ద మనుసుతో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలసి శాలువాతో సత్కరించి అభినందించి మేడారం సమ్మక్క సారలమ్మ జాతర సన్నిధిలో వారికీ ప్రవేశ రుసుం చెల్లించేందుకు ఇబ్బంది పడుతున్నారని విషయం తెలుసుకొని ఫీజు యాభై వేల రూపాయలు నగదు కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎర్రబెల్లి మనోజ్ అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ చదువుల తల్లి సంకే పల్లవి దేశంలోనే అత్యున్నత ముంబాయి ఐఐటి లో ప్రవేశం పొందిందని పేద విద్యార్థి కావడంతో ఐఐటి లో సీటు సంపాదించి ప్రవేశ రుసుం కొరకు ఇబ్బంది పడుతున్నా తరుణంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకొని విద్యార్థినికి ప్రవేశ రుసుం ఫీజు మొత్తాన్ని చెల్లించమని అన్నారు.పై చదువులు చదివే నిరుపేద విద్యార్థిని,విద్యార్థులకు ఎప్పుడు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా నాయకులు బాదం ప్రవీణ్ ,తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్, మేడారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ అరెం లచ్చుపటేల్,పీఏసీఎస్ చైర్మన్ పులి సంపత్ గౌడ్, గౌరవ మండల అధ్యక్షులు జాలపు అనంత రెడ్డీ,ఎర్రబెల్లి రాజేశ్వర్ , భిక్షపతి,గాంధీ,మండల నాయకులు మడకం శోభన్,కల్వల సమ్మయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు పాక రాజేందర్ , గంపల శివ,గజ్జెల నారాయణ,నాయకులు , క తదితరులు పాల్గొన్నారు.

## హోటల్‌లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి

### హోటల్‌ను ఆకస్మిక తనిఖీ

### మండల ప్రత్యేక అధికారి డాక్టర్ వెంకటనారాయణ



పరకాల రూరల్ జూన్ 11 మేజర్ న్యూస్: రానున్న వర్షాకాలం దృష్ట్యా హోటల్లో కిచెన్, పరిసరాల పరిశుభ్రంగా ఉండాలని మండల ప్రత్యేక అధికారి డాక్టర్ వెంకటనారాయణ అన్నారు. మంగళవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు తో కలిసి పరకాల మండల పరిధిలోని కామారెడ్డి పల్లి లోని లలితా రెస్టారెంట్ లో కిచెన్, స్టార్ రూం, వాష్ ఏరియా మరియు పరిసరాలు పరిశీలించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సరుకులు కూడా తేదీ దాటిన తర్వాత వాడరాదని, గోలించడానికి ఒకసారి వాడిన నూనె తర్వాత మళ్లీ వాడకూడదని హోటల్ యాజమాన్యాన్ని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఇమ్మడి భాస్కర్ పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థులకు సాయం చేసేందుకు వెనకాడం

### మాజీ జడ్పీటీసీ సభ్యుడు, మాజీ కార్పొరేటర్ కోరాబోయిన సాంబయ్య



తాడ్వాయి జూన్ 11మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతూ సాంకేతిక, వైద్య కోర్సుల్లో చేరేందుకు ఇబ్బంది పడుతున్న ప్రతిభావంతులకు సాయం చేసేందుకు ఏమాత్రం వెనకడుగు వేసేది లేదని మాజీ జడ్పీటీసీ సభ్యుడు, మాజీ కార్పొరేటర్ కోరాబోయిన సాంబయ్య పేర్కొన్నారు. బాంబే ఐఐటీలో ప్రవేశం పొందిన సంకె పల్లవికి సాంబన్న సేన ఆధ్వర్యంలో మంగళవారం సాంబయ్య , అయన మిత్రులు రూ.50 వేలు సాయం చేశారు.ఈ సందర్భగా అయన మాట్లాడుతు రాష్ట్ర విద్యా సంస్థల్లో చదివే విద్యార్థుల్లో చాలామంది ఆర్థిక కారణాలవల్ల వైద్య సాంకేతిక విద్యకు దూరం అవుతున్నారు.ఇలాంటి విద్యార్థులందరికీ సాయం చేసేందుకు తాను తన మిత్రులు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. దాతల సహకారంతో పల్లవి జీవితంలో ఉన్నత స్థాయికి వెళ్లి తనకంటే నిరుపేదలకు సాయం అందించాలని సూచించారు.ఆయన వెంట మాదాటి రవీందర్, తోట శశి కుమార్,డాక్టర్ పి గిరిప్రసాద్,మెట్టు నర్సింగరావు,మెట్టు శ్రీనివాస్, అనుమాల సేన సాగర్,అన్నారపు రవీందర్ రెడ్డి,బక్కి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి స్థాయివరకు మున్నూరుకాపులు ఎదగాలి

### శంతన్ రామరాజు,రాష్ట్ర కార్యదర్శి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం, తెలంగాణ

మహబూబాబాద్, రూరల్, జూన్ 11,మేజర్ న్యూస్ (సూర్య): ముఖ్యమంత్రి స్థాయివరకు మున్నూరుకాపులు ఎదగాలి అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు అని అన్నారు. ఇటీవలి ఎమ్మెల్సీ, లోక్ సభ ఎన్నికల్లో మున్నూరుకాపుల విజయోత్సవ కార్యక్రమాన్ని సంఘ కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు. మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు పిట్టల బుచ్చిరామారావు అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో కాపులంతా కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకొని తమ ఆనం దాన్ని పంచుకున్నారు. ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గణనీయ జనాభాకు తోడు వివిధ రంగాల్లో ఉత్పత్తిశ్రేణి వర్గాలుగా రాష్ట్ర ఆర్థిక రంగానికి వెన్నెముక మున్నూరుకాపులు ఉన్నారన్నారు. ప్రభుత్వాల అండ లేకున్నా స్వయంకృషితో వ్యాపార, రాజకీయ రంగాల్లో తమ ప్రతిభను కనబర్చడం సంతోషకరమని వ్యాఖ్యానించారు. ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్న గెలువు, కేంద్ర మంత్రిగా బండి సంజయ్ నియామకం కాపుల్లో నూతనోత్సాహం వచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు. మున్నూరుకాపులంటేనే రాష్ట్రానికి దిక్సూచి అని అన్నారు. అయినా కూడా విద్య, వైద్య, రాజకీయ, పదోన్నతుల విషయంలో మున్నూరుకాపులు తీవ్ర అసమానతలు ఎదుర్కొంటున్నారని విచారం వ్యక్తంచేశారు. త్వరగా మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రభుత్వ సంక్షేమ పతకాలు అందేలా చెయ్యాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. రాబోయే రోజుల్లో కాపులు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని



ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో బలమైన కుల సామాజిక వర్గంగా ఉన్న మున్నూరుకాపులు ఐక్యతతో రాజకీయ విప్లవం తీసుకురావాలని దిశానిర్దేశం చేశారు. ఆంధ్రప్రదేశ్ లో అన్ని వర్గాలను ఏకంచేసి నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటు చెయ్యడంలో పవన్ కళ్యాణ్ యువతకు స్ఫూర్తిగా నిలవడం గర్వకారణమన్నారు. ఏదేమైనా అన్ని శక్తియుక్తులున్న మున్నూరుకాపు సామాజిక వర్గం రెండు తెలుగు రాష్ట్రాల్లో అన్నిరంగాల్లో ఉన్నత స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. ఇంకా ఈకార్యక్రమంలో మున్నూరుకాపు నాయకులు జిన్నారెడ్డి శ్రీనివాస్ పటేల్, పిట్టల శ్రీకాంత్ పటేల్, ఆవుల కుమార్ పటేల్, మద్దెల రమేష్ పటేల్, పిట్టల చంద్రశేఖర్ పటేల్, రామరాజు ఉపేందర్ పటేల్, బోళ్ల జగ్గయ్య పటేల్, ఆకుల కిషోర్ పటేల్, పద్మం మహేష్ పటేల్, దేశెట్టి ప్రవీణ్ పటేల్, శిరంశెట్టి చంద్రశేఖర్ పటేల్, సాగర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# పనులు నాణ్యతతో చేపట్టాలి

## ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జనగామ జూన్11 మేజర్ న్యూస్ సూర్య: రహదారుల పనులు నాణ్యతతో చేపట్టాలని జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయం సమావేశం మందిరంలో నియోజకవర్గ సమీక్ష సమావేశం జరిగింది.ఈ సమీక్ష సమావేశంలో పంచాయతీరాజ్,ఐటీడీఏ ఏటూరు నాగారం గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ విభాగాల ఆధ్వర్యంలో చేపడుతున్న రహదారుల పనులను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆధ్వర్యంలో సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ విద్య , వైద్యంకు సంబంధించిన పనులకు అత్యంత ప్రాధాన్యత కల్పించాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధి,రాష్ట్ర అభివృద్ధి నిధులు,అమ్మ ఆదర్శ పాఠశాల నిధులు,ఉపాధి హామీ పథకం,జాతీయ ఆరోగ్య మిషన్ క్రింద పనులకు విడుదల చేసిన నిధులను సకాలంలో వినియోగించి పాఠశాలల్లో అదనపు వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైతే అదనంగా నిధుల కొరకు కృషి చేస్తామన్నారు. ప్రజలకు ఉపయోగకరమైన ప్రాధాన్యత గల రహదారులను మాత్రమే చేపట్టాలన్నారు. ప్రస్తుతం చేపట్టిన పనులు డిసెంబర్ నెలాఖరులోగా పూర్తి చేయాలన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో 89 పనులకు గాను 29 మాత్రమే పెండింగ్లో ఉన్నాయని మిగతా పనులు త్వరితగతిన చేపట్టి సత్వరమే పూర్తి చేయాలన్నారు.అదేవిధంగా ట్రైబల్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో 33 పనులు ఉండగా 9 మాత్రమే పూర్తయ్యాయని మిగిలిన పనులను త్వరితగతిన చేపట్టాలన్నారు. జాప్యం తగదన్నారు.95 -96 సంవత్సర కాలంలో చేపట్టిన రహదారులు నేటికీ నాణ్యతతో ఉన్నాయని,2000 సంవత్సరము తర్వాత చేపట్టిన రహదారి పనులలో నాణ్యత లేకపోవడం పర్యవేక్షణ లోపంగా ప్రస్ఫుటమవుతున్నదన్నారు. రహదారి నిర్మాణ పనులలో అధికారులు పర్యవేక్షణ చేపట్టాలని సూ




చించారు.జనగామ, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాలలో బంజార భవన్ నిర్మాణాలకు నిధులు ఉన్నాయని వెంటనే నిర్మాణం కొరకు స్థలం మంజూరు చేయాలని కలెక్టర్ ను కోరారు.స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలో వైద్య ఆరోగ్య కేంద్రాలు అదనంగా ఉన్నందున వాటిని అవసరమైన చోట ఏర్పాటు చేసి వైద్యాన్ని పేదలకు మరింత అందుబాటులోకి తీసుకురావాలన్నారు. నియోజకవర్గంగా ఉన్నందున డివిజన్ స్థాయిలో కార్యాలయాల ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ పంచాయతీ రాజ్ శాఖ ఎస్. ఈ. కె రఘువీరారెడ్డి ఐటీడీఏ ఏటూర్ నాగారం ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ డి వీరభద్రం, పంచాయతీరాజ్ శాఖ ఈఈ చంద్రశేఖర్ డిఇ లు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.




## ఉపాధిహామీ పనులపై సామాజిక తనిఖీ

### కోటి 73 లక్షల 86951 రూపాయలపై సోషల్ ఆడిట్

### అవకతవకలకు పాల్పడితే చర్య తీసుకుంటాం

### డి.ఆర్.డి.ఓ కౌసల్యాదేవి

గీసుగొండ జూన్ 11 మేజర్ న్యూస్ (సూర్య): మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో 2023-24 సంవత్సరంలో జరిగిన 16 విడత మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులపై వరంగల్ డి.ఆర్.డి.ఓ కౌసల్యాదేవి ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ జరిగింది.ఈ సందర్భంగా మండలం లో జరిగిన ఉపాధిహామీ పనులు, మస్టర్ల పై ఉపాధిహామీ కూలీల వివరాలు పరిశీలించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ 2023-24 సంవత్సరంలో కోటి 73 లక్షల 86951 రూపాయలపై సామాజిక తనిఖీ జరిగిందని అందులో కోటి 60 లక్షల 72,725 రూపాయలు ఉపాధి కూలీలకు,13 లక్షల14,226 రూపాయలు మెటీరియల్ కు చెల్లించినట్లు రికార్డులో చూపారని తెలిపారు.మస్టర్ లో జరిగిన కొన్ని పొరపాట్లపై ప్రశ్నించారు.ఎవరు అవకతవకలకు పాల్పడిన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఉపాధిహామీ నిధుల ద్వారా జరిగిన ఫారెస్ట్ నర్సరీ పనులపై ఆడిట్ జరిగినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో గీసుగొండ ఎంపీడీఓ కృష్ణవేణి,ఎంపీపీ భీమగాని సౌజన్య,ఎంపీటీసీలు వీరారావ్, బిక్షపతి,కో ఆప్షన్ రహీం,సామాజిక తనిఖీ ఎస్.ఆర్.పి రమేష్ ,ఏపీసీ అంజా గౌడ్,తనిఖీ బృందం,జిల్లా విజలెన్స్ అధికారులు మాధవి, బిక్షపతి,క్వాలిటీ కంట్రోల్ అధికారులు హరీష,ఏఈపీఆర్ సుధాకర్,ఫారెస్ట్ ఎఫ్.బి.ఓ సమ్మయ్య, ఎపిఓ చంద్ర కాంత్ ఈ.జి.ఎస్ సిబ్బంది,పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## సర్కార్ బడులలో సకల సౌలతులు

### ఎంపీపీ ఎస్ ప్రధానోపాధ్యాయులు ఓన పాకల రవీందర్

టేకుముట్ల జూన్ 11 మేజర్ న్యూస్ సూర్య: బడి ఈడు పిల్లలందరినీ సర్కారు బడిలో చేర్పించి సకల సౌలతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ఎస్ రామకృష్ణాపూర్ (టి ) ప్రధానోపాధ్యాయులు ఓనపాకల రవీందర్ విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. మంగళవారం బడిబాటలో భాగంగా ఎంపీపీ ఎస్ రామకృష్ణాపూర్ (టి ) పాఠశాల ఆవరణలో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులతో బడిబాట ప్రగతిపై ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు ఓన పాకల రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో అనేక మౌలిక సదుపాయాలు కల్పిస్తుందని, సర్కారు బడుల్లో చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా పాఠశాలలో స్మార్ట్ టీవీ తో విద్యాబోధన, ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ,, రెండు జతల యూనిఫామ్ ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని, ఉచిత మధ్యాహ్న భోజన సౌకర్యంతో పాటు పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని ప్రధానోపాధ్యాయులు



ఓనపాకల రవీందర్ అన్నారు. విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధతో ప్రభుత్వ పాఠశాలలో అధిక సంఖ్యలో అడ్మిషన్ చేయించి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు దోహదపడాలని పాఠశాల అభివృద్ధికి పాటుపడాలని ఎంపీపీ ఎస్ రామకృష్ణాపూర్( టి ) ప్రధానోపాధ్యాయులు ఓనపాకల రవీందర్ విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పెసరు స్వర్ణలత, అంగన్వాడీ టీచర్, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసీల భూములకు రెవిన్యూ అధికారులు కాపలా దారులు మాత్రమే

### ఏ ఎన్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి

### దీక్షకు మద్దత్తు ప్రకటించిన ఆదివాసీ నవనిర్మాణ సేన

వెంకటాపురం నూగూరు జూన్ 11 సూర్య మేజర్ న్యూస్: షెడ్యూల్ ఏరియా భూములను ఇతరులకు బదలాయించడానికి రెవిన్యూ శాఖకు ఎటువంటి అధికారం లేదని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహామూర్తి పునరుద్ఘాటించారు. షెడ్యూల్ ప్రాంతం లో ప్రభుత్వానికి భూములు ఎక్కడివి అని ఆయన ప్రశ్నించారు. వెంకటాపురం మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన గొండ్వాన సంక్షేమ పరిషత్ చేపట్టిన రిలే నిరాహార దిక్షా శిభీరానికి ఆయన చేరుకొని జీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి కి పూనెం సాయి కి దండ వేసి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కొమరం భీమ్ కాలనీ ఆదివాసీలు చేస్తున్న పోరాటం న్యాయమైనదని, రాజ్యాంగ బద్ధం అయిందని కూడా పేర్కొన్నారు. షెడ్యూల్ ఏరియా లో ప్రతి సెంట్ భూమి ఆదివాసీలదే అని గుర్తు చేశారు. షెడ్యూల్ ఏరియా లో రెవిన్యూ శాఖ వారి భూములు కానీ, ప్రభుత్వ భూములు కానీ ఉండవని తెలిపారు.మొత్తం భూములను షెడ్యూల్ భూములు అంటారని వివరించారు.

కొమరం భీమ్ కాలనీ ఆదివాసీల భూములు వారికీ దక్కే అంతవరకు ఆదివాసీ నవనిర్మాణ సేన అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కొమరం భీమ్ ఆదివాసీల పైన గిరిజనేతరులు రక్తాలు కారేదాక విచక్షణ రహితంగా




దాడులు చేస్తే, రెవిన్యూ శాఖ కూడా తామేమి తక్కువ కాదని ఏకంగా వివాదాల తో కూడిన ఆదివాసీల భూములను గుంజుకున్నారని అన్నారు. షెడ్యూల్ ఏరియా లో భూ బదలాయింపు పెసా చట్టానికి లోబడి చేయాలన్నారు. పెసా గ్రామ సభ ఏర్పాటు చేసి 1/3 వంతు గిరిజనుల మెజారిటీ తో గ్రామ పంచాయతీ కి బదిలీ చేశారా అని రెవిన్యూ అధికారులను ప్రశ్నించారు.తప్పు రెవిన్యూ అధికారులు చేసి శిక్ష ఆదివాసీలకు వేస్తారా అని నిలదీశారు. రెవిన్యూ శాఖ షెడ్యూల్ ఏరియా లో షెడ్యూల్ భూములకు కేవలం కాపలా దారు మాత్రమే పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో జీఎస్పీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రతాప్, ఏ ఎన్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కుంజ మహేష్, కొమరం భీమ్ కాలనీ ఆదివాసీలు పాల్గొన్నారు.



## నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

### వైద్య కళాశాల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



నర్సంపేట జూన్ 11 మేజర్ న్యూస్ (సూర్య): పట్టణం లోని జిల్లా ఆసుపత్రి, వైద్య కళాశాలల నిర్మాణ పనులలో వేగం పెంచి గడువులోగా పూర్తి చేయాలని అధికారులను, సంబధిత కాంట్రాక్టర్లను జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు.ఈ విద్యా సంవత్సరం తరగతులు ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని ఆమె అన్నారు.మంగళవారం నర్సంపేటలో 250 పడకల జిల్లా ఆసుపత్రి, వైద్య కళాశాల నిర్మాణ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించచిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వైద్య కళాశాల పనులు పూర్తయ్యాయని, ఆసుపత్రి నిర్మాణ పనులు 80 శాతం పూర్తయిందని, మిగిలిన సివిల్ పనులలో వేగం పెంచి జులై 15 లోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ ఆర్డీవో కృష్ణవేణి, కళాశాల ప్రిన్సిపల్ కిషన్, ఆధికారులు కాంట్రాక్టర్, పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుత్రుల్లోనే సుఖ ప్రసవాలు



గార్ల జూన్ 11 మేజర్ న్యూస్ ( సూర్య ): ప్రభుత్వ ఆసుపత్రిలోనే సుఖ ప్రసావాలు జరుగుతాయని స్థానిక సి హెచ్ సి సూపర్డెంట్ డాక్టర్ రమేష్ అన్నారు. మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన కంపటి నాగమణి కి మంగళవారం తెల్లవారుజామున నార్మల్ డెలివరీ చేశారు. ఆమె ఆడ శిశువుకు జన్మనిచ్చింది. సూపరిండెంట్ డాక్టర్ రమేష్ మాట్లాడుతూ ప్రైవేట్ ఆస్పత్రిలో ఎక్కువగా ఆపరేషన్ చేస్తున్నట్లు ప్రైవేట్ ఆస్పత్రిల్లో డాక్టర్లు నార్మల్ డెలివరీ చేయడంలో ఆసక్తి చూపడం లేదని ఆపరేషన్ తో పాటు ఆరోగ్యం దెబ్బతింటుందన్నారు. గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ ఆసుపత్రిలోనే చేరాలని సూచించారు.తల్లి శిశువు క్షేమంగా ఉన్నారన్నారు.స్టాఫ్ నర్సులు సిబ్బంది పాల్గొన్నారు.

### వ్యవసాయ రంగంలో నూతన సాంకేతిక పరిజ్ఞానంపై

# రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి



**తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**ప్రతి జిల్లాల్లో వ్యవసాయ శాస్త్రవేత్తలతో అవగాహన కార్యక్రమాలు**

**సేంద్రియ వ్యవసాయంపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి**

**వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



ములుగు, సూర్యప్రతినిధి జూన్ 11 (మేజర్ న్యూస్): వ్యవసాయ రంగంలో నూతన సాంకేతిక పరిజ్ఞానం పై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపితో కలిసి వ్యవసాయ రంగంలో రైతు నేస్తం కార్యక్రమం పై జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ములుగు జిల్లా రైతు వేదిక నుంచి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ్ చంద్ర తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో విస్తరణ కార్యకలాపాలు బలోపేతం చేయడం కొరకు, రైతులలో నూతన సాంకేతిక పరిజ్ఞానంపై విస్తృత అవగాహన కల్పించుటకు పలు సూచనలు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి జిల్లాలో రెండు రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ హాళ్లను ప్రారంభించామని ప్రతి మంగళవారం రైతు వేదికలో రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తలతో పంటల మార్పిడి, పంటలకు వచ్చే చీడలు, సేంద్రియ వ్యవసాయం తదితర అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. వెరైటీ పంటల సాగు చేసే రైతులతో, స్థానిక ఆదర్శ రైతులతో వారి అనుభవాలను ఇతర రైతులకు తెలియజేసే కార్యక్రమాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. రైతులు వ్యవసాయ సాగులో రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గిస్తూ సేంద్రియ ఎరువుల వినియోగం వైపు దృష్టి పెట్టాలన్నారు. అధిక దిగుబడినిచ్చే పంటలకు రైతులు ప్రాధాన్యత ఇచ్చి వాటి సేద్య వివరాలను, పద్ధతులను స్థానిక వ్యవసాయ శాఖ అధికారులను అడిగి తెలుసుకోవాలని రైతులకు సూచించారు. వ్యవసాయ సాగు మొదటి దశలో విత్తనాల ఎంపికలు రైతులు తొందర పడకూడదని విత్తనాల విషయంలో రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం లో రైతులు పండించే పంటలు ప్రపంచ దేశాలను ఆకర్షించే విధంగా ఉండాలని సేంద్రియ వ్యవసాయంపై రైతులు ప్రత్యేకంగా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని కాలానుగుణంగా పంట మార్పిడి చేయాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులు ఆవిష్కరణలు క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడం కొరకు ప్రతి మంగళవారం, వ్యవసాయ అధికారులు రైతులతో రైతు నేస్తం పేరిట రైతు వేదికల్లో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ రంగానికి సాంకేతికతను అనుసంధానం చేస్తూ రైతు సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి పొందేలా రైతులు నూతన విధానాలను అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఏవో సంతోష్, రైతులు తదితరులు పాల్గొన్నారు

# రైతులు మేలైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలి

### సాగు పద్ధతులను ఎప్పటికప్పుడు వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా తెలుసుకోవాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్





హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 11, మేజర్ న్యూస్: రైతులు మేలైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలని , సాగు పద్ధతులను ఎప్పటికప్పుడు వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా తెలుసుకొని నూతన పద్ధతిలో పంటలు సాగు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ రైతులను కోరారు. మంగళవారం పలివేల్పుల గ్రామం లో గల రైతు వేదిక నుండి కలెక్టర్ మాట్లాడుతూ, రైతు నేస్తం కార్యక్రమ ఉద్దేశాలు క్షేత్ర స్థాయి లో రైతుల అనుభవాలను ప్రత్యక్షంగా హాజరైన రైతులను వారి అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల వారి గా అందుబాటు లో ఉంటూ రైతులకు సలహాలు ఇవ్వాలని సూచించారు. రైతు నేస్తం దృశ్య శ్రవణ మాధ్యమం లో హైదరాబాదు నుండి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ సంచాలకులు గోపి , వరంగల్ వ్యవసాయ శాస్త్రవేత్త ప్రశాంత్ లు హాజరైనారు. పత్తి పంట సాగు గూర్చి శాస్త్రవేత్తలు సలహాలు అందిస్తూ రైతులతో నేరుగా ఇతర రైతులకు అవగాహన కల్పించారు. ఈ పద్ధతి ద్వారా ఎకరానికి 50 వేల నుంచి 60 వేల మొక్కలు సాగు చేసినట్లయితే అధికంగా దిగుబడులు సాధించవచ్చునని తెలిపారు. సేంద్రియ వ్యవసాయం పై పద్మశ్రీ చింతల వెంకట్ రెడ్డి తమ అనుభవాలను రైతులకు నేరుగా వివరిస్తూ చీడపీడలను తట్టుకొనే పలు రకాల ద్రవణాల గూర్చి వివరించారు. వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు దామోదర రెడ్డి మాట్లాడుతూ రైతులు నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయాలని , అన్ని రకాల విత్తనాలు మార్కెట్లో లైసెన్స్ కలిగిన డీలర్ల వద్ద ఉన్నాయని , విత్తన కొరత లేదని తెలిపారు. పత్తి పండించే రైతులు అధిక సాంద్రత పద్ధతుల ద్వారా సాగు చేయాలని అన్నారు. రైతు నేస్తం కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రవీందర్ సింగ్, మండల వ్యవసాయ శాఖ అధికారులు , వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు మరియు రైతులు పాల్గొన్నారు

# విధుల పట్ల నిర్లక్ష్యం వహించే వారిని సహించను

**పని చేయడం ఇష్టం లేని వారు వెంటనే బదిలీ చెయించుకోండి**

**నిజాయితీగా పని చేసే అధికారులను గౌరవిస్తాను**

**నా నుండి మీకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు**

**మీరు కూడా ఏమి ఆశించకండి**

**పంచాయితీ రాజ్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారుల సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



జనగామ జూన్ 11 మేజర్ న్యూస్ సూర్య: జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పంచాయితీ రాజ్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారులతో జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాష తో కలిసి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధి పనుల పై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలో మండలాల వారీగా కొనసాగుతున్న అభివృద్ధి పనుల వివరాలను, కొత్తగా చేపట్టాల్సిన పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులు పెండింగ్ లో ఉండడానికి గల కారణాలు ఏంటి....? వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు ఏంటి అనే విషయాలపై అధికారులతో చర్చించారు. అనంతరం నియోజకవర్గంలో ముఖ్యమైన లింక్ రోడ్ల నిర్మాణనికి సంబందించిన ప్రత్తిపాదనలు సిద్ధం చేయాలనీ అధికారులకు సూచించారు. నిర్మాణంలో ఉన్న గ్రామ పంచాయితీ భవనాలు వెంటనే పూర్తి చేయాలనీ అలాగే సీడిపి నిధుల నుండి చేపట్టిన పనులను సైతం వెంటనే పూర్తి చేసే విధంగా చర్యలు తిసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని పెండింగ్ పనులను 6నెలల్లోగా పూర్తి చేయాలనీ స్పష్టం చేశారు. కొత్తగా ఏర్పడిన ఘనపూర్ డివిజన్ లో సమీక్రుత డివిజనల్ కార్యాలయ సముదాయం మరియు కొత్తగా ఏర్పాటైనా చిల్పూర్, వేలేరు మండలాలలో సమికృత మండల కార్యాలయ సముదాయం నిర్మాణానికి వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలనీ తెలిపారు. జనగామ, ఘనపూర్ లలో బంజారా భవన్ ల నిర్మాణానికి స్థల సేకరణ అలాగే గ్రామ పంచాయితీ భవనాల నిర్మాణానికి స్థలం లేని గ్రామాలలో స్థల సేకరణ చేపట్టాలని కలెక్టర్ ని కోరారు.అనంతరం అధికారులను ఉద్దేశించి నా నుండి మీకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని అలాగే నా పేరు చెప్పి ఎవరు డబ్బులు అడిగినా ఇవ్వద్దని అన్నారు. మీరు కూడా ఎవరి దగ్గర డబ్బులు ఆశించవద్దని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించే వారు, పని చేయడం ఇష్టం లేని వారు వెళ్లిపోవాలని, పని చేయని వారిని ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని హెచ్చరించారు. నిజాయితీగా పని చేసే అధికారులను ఖచ్చితంగా గౌరవిస్తానని తెలిపారు. మీకు ఏవిధమైన ఇబ్బందులు ఎదురైనా వెంటనే నా దృష్టికి తీసుకురావాలని అన్నారు. అధికారులు ఎపటికప్పుడు నైపుణ్యాన్ని పెంచుకోవాలని సూచించారు. పనుల విషయంలో అలసత్వం వహించకుండా అధికారులు అందరూ సహకరించాలని, పరస్పర సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ జాయింట్ కలెక్టర్ పింకేష్ కుమార్, పీఆర్ ఎస్సి రఘువీర రెడ్డి, హన్మకొండ, జనగామ ఈఈలు వెంకటయ్య, చంద్రశేఖర్, డీఈలు, ఏఈలు, ఇతర పంచాయితీ రాజ్ శాఖ అధికారులు, ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉచిత సదుపాయాలను వినియోగించుకోవాలి

**జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్**

స్టేషన్ ఘనపూర్, జూన్ 11,మేజర్ న్యూస్(సూర్య): స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో ఈ విద్యా సంవత్సరానికి సంబంధించిన రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఉచిత పాఠ్య పుస్తకాలను జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మంగళవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతియేట ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత ఏకరూప దుస్తులు, ఉచిత మధ్యాహ్న భోజనం, ఉచిత నోట్ పుస్తకాలు తదితర సదుపాయాలు అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎలాంటి ఫీజులు, డొనేషన్లు ఉండవని అలాగే నిష్ణాతులైన, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో పాఠాలు బోధించడం జరుగుతుందని పేర్కొన్నారు. కావున తల్లితండ్రులు వారి పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు.అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కల్పించే ఉచిత సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ నోడల్ అధికారి కొమురయ్య, పాఠశాలల



ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు రవికుమార్, శారోన్, ప్రమోద్ రెడ్డి, అశోక్ కుమార్, నీల కంఠం, ఎమ్మార్సీ సిబ్బంది గిరి, లవన్,ప్రవీణ్, వెంకటేశ్వర్లు,జ్యోతి,శ్రీలత,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు అన్నదానం చేసిన ఎంపీటీసీ



స్టేషన్ ఘనపూర్, జూన్11,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రానికి చెందిన ఎంపీటీసీల మండల ఫోరం అధ్యక్షుడు గన్ను నర్సింహులు కళావతి దంపతుల పెళ్లి రోజు సందర్భంగా స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో పారిశుద్ధ్య కార్మికుల మధ్య కేక్ కట్ చేసి వారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో గన్ను నరసింహులు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా తన పుట్టిన రోజు,పెళ్లి రోజులను ప్రతి సంవత్సరం పారిశుద్ధ్య కార్మికుల మధ్య జరుపుకోవడం తనకు ఎంతో ఆనందంగా,తృప్తిగా ఉంటుందన్నారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మునిగెల రాజు,ఈవో ఏదునూరి సత్యనారాయణ,కాంగ్రెస్ పార్టీ నాయకులు తోట సత్యం,ఫాతి కుమార్,సున్నం యాదగిరి,గట్టు రమేష్,గట్టు కొటేశ్వర్, గన్ను, ఉమాశంకర్,కొత్తపల్లి లావణ్య దిలీప్,అంగన్వాడీ టీచర్లు,పారిశుద్ధ్య కార్మికులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# గౌడ కులస్తులపై దాడిచేసిన విడిసీలపై కఠిన చర్యలు తీసుకోవాలి

**మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్**

నర్సంపేట జూన్ 11 మేజర్ న్యూస్ (సూర్య): నిర్మల్ జిల్లా తానూర్ మండలం మహాలింగిలో గౌడ కులస్థులపై దాడి చేసిన విడిసీ లపై కఠిన చర్యలు తీసుకోవాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు.కల్లు వ్యాపారం కోసం విడిసీ(విలేజ్ డెవలప్మెంట్ కమిటీ )కి సంవత్సరానికి 4.5 లక్షలు ఒప్పందంతో గీత కార్మికులు చెల్లించారు.ప్రస్తుతం 8 లక్షలు ఇస్తేనే వ్యాపారం చేయాలని, లేని పక్షంలో కల్లు అమ్ముకోకూడదని విడిసి ఆంక్షలు పెట్టడంతో బాధితులు అంత డబ్బులు చెల్లించలేమని తెలిపారన్నారు.వీడీసీ సభ్యులు కల్లు వ్యాపారం చేయొద్దని చెప్పడంతో వ్యాపారం బంద్ చేసి చెట్లు ఎక్కి కల్లు అమ్ముకొని జీవనం సాగిస్తుంటే ఆది కూడా సహించని వీడీసీ పెద్దలు అడ్డుకున్నారని పేర్కొన్నారు. గ్రామంలో వీడీసీ సభ్యులు మరల మీటింగ్ పెట్టి 20 లక్షలు ఇస్తేనే అమ్ముకోవాలని తీర్మానం చేయగా మేము అంత డబ్బులు చెల్లించలేమని



చెప్పిన గౌడ కులస్తులపై ఆగ్రహం చెందిన వీడీసీ సభ్యులయిన కృష్ణ పటేల్, గిరి నారాయణ, జరికోట పోశెట్టి, మారుతీ తో పాటు మరో 10 మంది గీత కార్మికుల ఇండ్లపై దాడులు చేయడం జరిగిందని, ఈ దాడిలో సాయినాద్ గౌడ్ గాయపడటం జరిగిందన్నారు. ఇప్పటికైనా గీత కార్మికులపై దాడులు చేసిన వీడీసీ సభ్యులపై కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని, గీత కార్మికులకు న్యాయం చేయాలని రమేష్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## బైకును ఢీ కొట్టిన లారీ

### అక్కడికక్కడే వ్యక్తి మృతి



దామెర సూర్య( మేజర్ న్యూస్) మంగళవారం రోజున మధ్యాహ్న సమయంలో నేషనల్ హైవే 163 పసరుగొండ క్రాస్ రోడ్డు వద్ద ఊరుగొండ గ్రామానికి చెందిన మన్నెం బుచ్చిరెడ్డి వయస్సు 64 తన వ్యవసాయపనుల నిమిత్తం భూమివద్దకు తన బైక్ పై వెళ్తుండగా, హనుమకొండ వైపుకు వెళ్తున్న లారీ వెనక నుంచి వేగంగా వచ్చి ఢీ కొని,అతనిపై నుంచి వెళ్ళడంతో తీవ్రగాయాలై బుచ్చిరెడ్డి అక్కడికక్కడే మరణించాడు. మృతుని భార్య పద్మ ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్ ఇంద్రారెడ్డి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కొంకఅశోక్ తెలిపారు. ఈ సంఘటనలో భాగంగా పరకాల మాజీ శాసనసభ్యుడు చల్లా ధర్మారెడ్డి మార్చురిలో ఉన్న పార్థివ దేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే చల్లా పరామర్శ



దామెర సూర్య (మేజర్ న్యూస్) మండలంలోని దుర్గంపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త చిల్ల తిరుపతి కొద్దిరోజుల క్రితం మృతి చెందడం తో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మంగళవారం తిరుపతి కుటుంబ సభ్యులను పరామర్శించి ,ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం తిరుపతి మృతికి గల కారణాలను కుటుంబసభ్యులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు బి ఆర్ ఎస్ కార్యకర్తలు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## సెలఫోన్ దొంగలు ఉన్నారు

### ఆర్ టి.సి ప్రయనికులార జాగ్రత్త

తొర్రూరు జూన్11.మేజర్ న్యూస్ ( సూర్య): ఆర్ టి.సి.బస్ లో ప్రయాణించే ప్రయాణికులు లక్ష్యం గ తొర్రూరు బస్టాండ్ లో దొంగలు విలువైన చరవానిలు సెల్లు ఫోన్ ల ను చోరీ చేస్తున్నారు.మూడు రోజుల క్రితం రెండు సెల్ ఫోన్ల ను చోరీ చేసినారు .కేటుగాళ్లు ప్రయనికు లు బస్ ఎక్కే క్రమ్మం లో రద్దీ ఉన్న బస్ ప్రయానికు లు ఉన్న వాటిని లక్ష్యం గ చేసు కొంటున్నారు.బస్ స్టాండ్ లో సి.సి.కేమరాలు పని చేయక పట్టించుకోని,ఆర్.టి.సి.యాజమాన్యం.ఉప్పల్ నుండి తొర్రూరు కు వస్తున్న బస్ లు కూడా దొంగల కు సెల్ ఫోన్ లు కొట్టేయడం జరుగుతుంది.ఫోన్ పోతే ఈ.ఏం.హై .నంబర్ లేక పోతే దొరకడం కష్టం.సూర్య పాటకు లారా మి సెల్ ఫోన్ ల ను బధ్రపర్చు కొని ప్రయాణించాలి.

### పాఠశాలల ప్రారంభానికి ముందే

# పనులు పూర్తి చేయాలి



## జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య

నర్సంపేట జూన్ 11 మేజర్ న్యూస్ (సూర్య): అమ్మ ఆదర్శ పాఠశాల ల అభివృద్ధి పనులను త్వరితంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం మండలంలోని రామవరం ఎంపీపీ ఎస్, నర్సంపేట ఎంపీపీఎస్, నర్సంపేట ఎంపీపీఎస్ ఉర్దూ మీడియం పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు గుర్తించి చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా రూ. 24 కోట్ల వ్యయంతో సుమారు 556 అభివృద్ధి పనులను గుర్తించి చేపట్టడం జరిగిందని, అందులో కొన్ని పూర్తి కాగా, మరికొన్ని పనులు తుది దశలో ఉన్నాయని వాటిని పాఠశాలల ప్రారంభానికి ముందే పూర్తి చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు, నోటుబుక్కులు అందజేయడం జరిగిందని, మహిళా సంఘాల చే కుట్టిన ఏకరూప దుస్తులను పాఠశాల ప్రారంభం రోజున విద్యార్థులకు అందజేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణవేణి, సెక్టోవల్ ఆఫీసర్ సుధీర్



ఎంపీడీవో శ్రీనివాస్ ఎంపీఓ, అధికారులు ఆదర్శ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## సర్కార్ బడి ముద్దు - ప్రైవేట్ బడి వద్దు

పరకాల రూరల్ జూలై 11 మేజర్ న్యూస్: మెరుగైన విద్యా ప్రభుత్వ పాఠశాల లోనే అందుతుందని నడికూడ మండల జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. హను మంత రావు అన్నారు. జయ శంకర్ బడి – బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం నడికూడ మండల కేంద్రంలో ప్రతి గల్లీ, ప్రతి ఇల్లు తిరుగుతూ జయశంకర్ బడి – బాట కార్యక్రమాన్ని నిర్వహించా రు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యనభ్యసించి ప్రయోజకులు అయినవారు ఎందరో ఉన్నారని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలోని విద్యను అభ్యసించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాల ప్రత్యేకతలను, సాధించిన ప్రగతిని, పాఠశాలలో గల వసతుల గురించి తెలియ జేస్తూ.. డబ్బులను ప్రైవేటు పాఠశాలకు ఖర్చు పెట్టకుండా, నాణ్యత కలిగిన సర్కారు పాఠశాలలోనే విద్యార్థులను చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం దొంతుల శ్రీనివాస్, జయ, రజిత, సుమలత, శివ చేతన్, మరియు అశోక్ లు పాల్గొన్నారు.



## పొలాలకు వెళ్ళే దారిని నిర్మించండి

### తహసీల్దార్ కి వినతి పత్రం అందించిన రైతులు



నర్సంపేట జూన్11 మేజర్ న్యూస్ (సూర్య): మండలం లోని ముగ్ధంపురం రైతులు తమ పొలాలకు వెళ్ళుటకు దారి లేక ఇబ్బందులు పడుతున్నామని నర్సంపేట తహసీల్దార్ కు మంగళవారం వినతి పత్రం అందించారు.నెక్కొండ రోడ్డు వంపు కాలువ నుండి ట్రాన్సఫార్మర్ అనుకొని వట్టి వాగు వరకు రైతులు పోవుటకు దారి, కాలువను సర్వే చేయించి పునర్మించాలని రైతులు కోరారు.మగ్ధంపురం ఊర చెరువు , అలాగే పరిసర ప్రాంతాలకు చెందిన రైతులు చాలా సంవత్సరాల నుండి వ్యవసాయ భూములకు వెళ్ళే దారి సరిగా లేక ,పారకం కాలువ ద్వారా పోలాలకు నీరు అందకపోవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మా సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ముగ్ధంపురం ఎంపిటిసి చీకటి స్వరూప ఓదయ్యగౌడ్, సొసైటీ డైరెక్టర్ ఇస్లావత్ గోపి, మాజీ సర్పంచ్ కొండేటి అరుణ శ్రీనివాసరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ చందావత్ తిరుపతి నాయక్, నాంపల్లి వెంకన్న, బండారి సతీష్, రైతులు ఇస్లావత్ గన్యా, బద్రు, ఇస్లావతు సర్దార్, ఆంగోత్ ఈర్య, ఆంగోతు ఉమా శంకర్, ఇస్లావత్ సాయికుమార్, ఇస్లావత్ రాజు, ఇస్లావత్ నారాణ్, చందావత్ అంజన్, ఆంగోత్ కాలేబాలు, ఇస్లావత్ సూర్య తదితర రైతులు పాల్గొన్నారు.